# శ్రీమద్భగవద్గీత : 1 3 వ అధ్యాయం

# క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగయోగం



: వ్యాఖ్యాత :

**"అభినవ వ్యాస", "జ్ఞానప్రపూర్ణ"**

**శ్రీ దేవిశెట్టి చలపతిరావు B.Sc[Ag]**

వ్యవస్థాపకులు

ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం : చిలకలూరిపేట.

Website : WWW.SRICHALAPATHIRAO.COM

Email : care@srichalapathirao.com

Contact : +91 80085 39770 / +91 98862 65225




Contact : (Mobile) 80085 39770 / (Land Line) 08647 254716

Email : care@srichalapathirao.com

Visit www.srichalapathirao.com to listen Pravachanas

# మావద్ద లభించు గ్రంధములు

1. కర్మసిద్ధాంతం.................................30/-
2. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'భజగోవిందం'.............100/-
3. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'తత్త్వబోధ' ............ 200/-
4. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'ఆత్మబోధ' ..............200/-
5. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం'... 100/-
6. భగవాన్ శ్రీ రమణమహర్షులవారి 'ఉపదేశసారం' ........150/-
7. సదాశివ బ్రహ్మేంద్ర స్వాములవారి 'ఆత్మవిద్యావిలాసం'.. 100/-
8. శ్రీ నారదభక్తి సూత్రములు .......................... 200/-
9. శంకరాచార్యులవారి 'వివేకచూడామణి' (8 గ్రంధముల సెట్) 1200/-
10. ఈశావాస్యోపనిషత్తు .............................. 100/-
11. కేనోపనిషత్తు ......................................100/-
12. కైవల్యోపనిషత్తు .................................. 150/-
13. కఠోపనిషత్తు ...................................... 350/-
14. ముండకోపనిషత్తు ................................. 200/-
15. మాండూక్యోపనిషత్తు .............................. 200/-
16. ముక్తికోపనిషత్తు .................................. 300/-
17. బ్రహ్మసూత్రములు – 1 ........................... 200/-
18. బ్రహ్మసూత్రములు – 2 ........................... 300/-
19. గీతమాలిక .........................................150/-
20. శ్రీమద్భగవద్గీత (18 గ్రంధముల సెట్) ............... 2000/-

**మొత్తం 44 గ్రంధములు (postal charges) తో కలిపి – 6,950/-**



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

**మావద్ద లభించే అన్ని పుస్తకముల వివరముల కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయిండి :**

**http://www.srichalapathirao.com/catalog**

**PAYTM OR GOOGLEPAY us using : 9538858115**

**OR** **us Using 9538858115**

**Pay us through Net Banking :**

**http://srichalapathirao.com/PDFs/Bank.pdf**

**మీకు మరేదైనా సందేహం ఉంటే care@srichalapathirao.com కు ఈమెయిల్ పంపగలరు లేదా +91 80085 39770 OR +91 95388 58115 నంబర్ కు ఫోన్ చేయగలరు.**

**అన్ని పుస్తకములను లేదా కొన్ని పుస్తకములను లేదా గురుముఖతా ప్రవచనములను (వీడియో ప్రవచనముల కొరకు) శ్రవణం చేయుటకు DVD, External Hard Disk లేదా Audio CD, Pen Drive కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయిండి :**

**http://www.srichalapathirao.com/catalog**

# : ఉపోద్ఘాతం :

భక్తి అంటే మనస్సు, బుద్ధి రెండూ భగవంతునిలో నిలిచిపోవటమేనని 12వ అధ్యాయం భక్తియోగంలో తెలుసుకున్నాం. శరీరం ఎక్కడున్నా, ఎక్కడ తిరిగినా, ఏం చేస్తున్నా ఫరవాలేదు. మనోబుద్ధులు మాత్రం అన్నీ ప్రాపంచిక విషయాలను వదిలి, పరమాత్మలో నిలవాలి, పరమాత్మతో తాదాత్మ్యం చెందాలి, పరమాత్మతో కలసిపోవాలి, ఒక్కటైపోవాలి. అదే భక్తి, అనన్యభక్తి, పరాభక్తి - మోక్షస్థితి.

అట్టి స్థితి కలగాలంటే మనస్సు ప్రేమతో నిండిపోవాలి, బుద్ధి విచారణా శక్తితో నిండిపోవాలి. సాకారమే అయినా - నిరాకారమే అయినా మనస్సు ప్రేమిస్తూ ఉండాలి. బుద్ధి చీల్చి, చెండాడి, విశ్లేషించి, విచారణ చేసి లోతును తెలుసుకోవాలి. మనస్సు ప్రేమతో, భక్తితో ఎలా నిండిపోవాలో ప్రధానంగా భక్తి యోగం తెలియజేసింది. మనస్సు అలా భక్తితో నిండిపోవాలంటే మనం ఏ ఏ లక్షణాలు అలవరచుకోవాలో కూడా విపులంగా తెలియజేసింది. అంతేకాదు పరమాత్మ యొక్క శక్తి సామర్థ్యాలేమిటో; ఆయన గొప్పతనం - విశిష్టత ఏమిటో; ఆయన జీవుళ్ళకు ఎలా మేలుచేస్తుంటాడో; తనను అనన్య భక్తితో కొలిచినవారిని - శ్రద్ధతో, విశ్వాసంతో నమ్మినవారిని ఎలా ఉద్ధరిస్తాడో; ఆయన యొక్క విభూతులు ఏమిటో; ఆయన స్వరూప స్వభావాలు ఎట్టివో కూడా భక్తి షట్కం తెలియజేసింది.

ఇప్పుడు పరమాత్మను కేవలం ఊహలతో, బుద్ధితో తెలుసుకోవటమే గాక పరమాత్మ అనుభూతిని పొంది, పరమాత్మతో ఐక్యత చెంది, 'నేను ఆ



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

పరమాత్మనే' 'ఆ పరమాత్మను నేనే' అని అనుభవపూర్వకంగా ఎలా గ్రహించాలో జ్ఞానషట్కం (13-18 అధ్యాయాలు) తెలియజేయబోతున్నది. అనంతుడైన పరమాత్మను అందుకొనుటకు సాధకుడు అనంతస్థాయికి ఎదగాలి. 'నేను జీవుణ్ణి' అనే జీవభావం పూర్తిగా నశించాలి. అది సాధించటానికే ఈ జ్ఞానషట్కం.

భగవంతుడు ఈ అధ్యాయం నుండి మొదలు పెట్టి 18వ అధ్యాయం వరకు ఏకధాటిగా జ్ఞానామృతవర్షాన్ని కురిపించబోతున్నాడు. ఆ జ్ఞానామృత వర్షంలో తడిసి, ఆనందంతో గంతులు వేశాడు అర్జునుడు. మరి మనమో? జలుబు చేస్తుందని ఆగుదామా? అహ వద్దు. మనమూ ఈ జ్ఞానామృత వర్షంలో తడిసి, అందినంతవరకు అమృతపానంచేసి, ఆనంద తాండవనృత్యం చేద్దాం. జీవితాలను సార్థకం చేసుకుందాం. సరేనా ? -

ఈ 6 అధ్యాయాలను జ్ఞానషట్కం అంటారు. జ్ఞానం అంటే తెలివి, షట్కం అంటే ఆరు. ఏమిటీ తెలివి? ఉన్నదానిని ఉన్నట్లు చూచే తెలివి. ఇప్పుడు మన తెలివి తెల్లారినట్లే ఉంది. ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు చూచే తెలివి మనది.

అదిగో లైటు. ఆ లైటు ఇప్పుడు వెలుగుతున్నది - అంటాం. అంతవరకే మన తెలివి. నిజం ఏమిటి? లైటు ఎప్పుడూ అలాగే ఉంటుంది. అయితే అందులోకి కరెంటు ప్రవేశించి, తన శక్తిని వ్యక్తం చేస్తున్నది. కాని మనం చూచేది, భావించేది జడమైన లైటునే.



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

అలాగే ఇది శరీరం. మనం ఈ శరీరాన్నే చూస్తుంటాం. ఇక్కడ ఉన్నది ఒక్కటే అని భావిస్తాం. కాని ఈ జడమైన శరీరాన్ని కదిలించి, ఆడించే చైతన్యం ఒకటి ఉన్నదని తెలుసుకోలేము, చూడలేము. అదే ఆత్మ. ఈ జడశరీరాన్ని - దానిని ఆడించే చైతన్య రూప ఆత్మను విడగొట్టి చూచే తెలివియే నిజమైన తెలివి. హంస పాలను నీళ్ళను వేరుచేసి పాలను త్రాగి నీటిని వదిలేస్తుంది. అలాగే మనం జడమైన దేహాన్ని (క్షేత్రాన్ని) - చైతన్య రూప ఆత్మను (క్షేత్రజ్ఞుని) విడగొట్టి క్షేత్రాన్ని వదిలి క్షేత్రజ్ఞునితో ఐక్యం కావాలి. అదే ఈ క్షేత్రక్షేత్రజ్ఞ విభాగ యోగం. ఈ షట్కంలో ఇలా విభాగం చేసి చూచే తెలివిని ప్రసాదించే అధ్యాయాలు నాలుగు ఉన్నాయి. అవే 1.క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగం, 2. గుణత్రయ విభాగయోగం, 3.దైవాసుర సంపద్విభాగయోగం, 4.శ్రద్ధాత్రయ విభాగయోగం.

ఈ జ్ఞానషట్కంలోని మొదటి అధ్యాయమే క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగం. ఇది జ్ఞానప్రధానమైన యోగం. విషయం ఎంతో క్లిష్టం - సంక్లిష్టం - కష్టం. కనుక జాగ్రత్తగా అవగాహన చేసుకోవాలి. పాలు - నీరు కలిసి ఉన్నప్పుడు అన్నీ పాలే అంటాం. కాని అందులోని పాలను - నీటిని వేరుచేసి, ఆ నీటిని పారబోస్తే చిక్కని, చక్కని పాలు మిగులుతాయి. అలాగే క్షేత్రము - క్షేత్రజ్ఞుడు కలసి ఉన్నప్పుడు మొత్తాన్ని క్షేత్రమే అంటాం. కాని అందులోని క్షేత్రాన్ని - క్షేత్రజ్ఞున్ని విడదీసి, ఆ క్షేత్రాన్ని నిరసిస్తే - వదిలేస్తే క్షేత్రజ్ఞుడే మిగులుతాడు. ఆ క్షేత్రజ్ఞుడే మన యదార్థ స్వరూపం. 'ఆ క్షేత్రజ్ఞుడు నేనే' అనే అనుభూతిని పొందాలంటే ఈ క్షేతాన్ని మన దృష్టిపథం నుండి తొలగించాలి. మనం

పరమాత్మను దర్శించాలంటే ఈ ప్రపంచాన్ని దృష్టిపథం నుండి తొలగించుకోవాలి. సినిమా తెరను మనం చూడాలంటే ఆ తెరపై ఆడే బొమ్మల నుండి దృష్టి తొలగించుకోవాలి. ఇలా క్షేత్రాన్ని క్షేత్రజ్ఞుని నుండి విడదీసి ఆ క్షేత్రాన్ని దృష్టిపథం నుండి తొలగించుకొని పరమాత్మ సాక్షాత్కారాన్ని పొందటానికే ఈ విభాగించే తెలివి కావాలి.

మానవుడికి అన్నీ తెలుసు. కాని తానెవరో తెలియదు. అన్నింటిని తెలుసుకొనేందుకు ప్రయత్నిస్తాడు. కాని తననుతాను తెలుసుకోవటానికే తీరిక లేదు. ఇదే దౌర్భాగ్యం. తననుతాను తెలుసుకోకుండా తక్కిన అన్నింటినీ తెలుసుకోవాలని తపన పడటమే గొప్ప అజ్ఞానం.

కనిపించిన ప్రతివాణ్ణి నీవు ఎవరు? ఏం చేస్తుంటావు? ఎక్కడకు వెళ్తున్నావు? ఏం చదువుతున్నావు? అని విచారిస్తూ ఉంటాం. కాని నేనెవరు? ఎక్కణ్ణుంచి వచ్చాను? ఎక్కడకు వెళ్ళాలి? ఎలా వెళ్ళాలి? అని మాత్రం ఎన్నడూ విచారణ చేయం. విచారణ చేయాల్సింది వీటి గురించే, నేనెవరు? అనే.

నేను ఎవరు? ప్రతి రోజూ ప్రతి క్షణమూ ఈ నేనును వాడుకుంటూనే ఉంటాం. కాని దాని స్వరూపం ఏమిటో తెలియదు. తెలుసుకోవాలని కూడా అనుకోం, ప్రయత్నం చెయ్యం. నేను చూస్తున్నాను, నేను వింటున్నాను, నేను చెబుతున్నాను, నేను ఆలోచిస్తున్నాను, నేను నడుస్తున్నాను, నేను కూర్చున్నాను, నేను వ్రాస్తున్నాను- - - అంటూ ప్రతి విషయంలోనూ ఈ 'నేను'ను ఉపయోగిస్తూనే ఉన్నాం. ఈ నేనుతో కలసినప్పుడే ప్రతి ఇంద్రియమూ పని చేస్తుంది. 'నేను' అనే కరెంటు కంటితో కలిసినప్పుడే కన్ను చూడగలుగుతు

న్నది. నేను చెవిలోజేరితేనే చెవి వినగలుగుతున్నది. ఇలా నేను చేరినప్పుడే ఏ అవయవమైనా పని చేస్తుంది, శరీరం కదులుతున్నది. అది చేరకపోతే ఎక్కడి దొంగలు అక్కడే గప్ చుప్.

బ్రహ్మ ముహూర్తంలో నిద్రలేచి, నెమ్మదిగా కూర్చొని, అన్ని ఆలోచనలు కట్టిపెట్టి, మనస్సులోనికి ఎటువంటి సంకల్పాలను రానీయక, నీ హృదయం వైపు దృష్టి సారించు. 'నేను', 'నేను' అనే స్ఫురణ నీటిలో బుడగలాగా స్ఫురిస్తుంది. అది ఎక్కడ నుండి వస్తున్నదో, దాని స్వరూపమేమో విచారణ చెయ్యి. అదే ఈ అధ్యాయంలో చెప్పబడ్డది.

మొదటి అధ్యాయంలో అర్జునుడు ఏడ్చాడు, యుద్ధం చెయ్యనన్నాడు. భీష్మద్రోణాదులు తన తాత, గురువులు కనుక వారు చంపదగినవారు కాదన్నాడు. వారిని చంపి పాపం మూట కట్టుకోలేనన్నాడు.

తానెవరో, భీష్మద్రోణాదులెవరో నిజంగా తెలియకనే అర్జునుని ఈ దుఃఖం - విషాదం. కనిపించే దేహాలను, కనిపించని మనోబుద్ధులను చూచి ఇతడు భీష్ముడు, ఇతడు ద్రోణుడు, నేను అర్జునుడు అని భావించాడు. ఈ శరీరమనోబుద్ధులకు చైతన్యాన్ని ప్రసాదించి నడిపించిన అసలు శక్తిని గుర్తించలేదు. అదే చైతన్యం. అదే ఆత్మ. అదే నిత్యం, సత్యం, శుద్ధం, బుద్ధం. దానిని గాలి కదిలించలేదు, అగ్ని మండించలేదు, నీరు తడపలేదు, కత్తి నరకలేదు. అదే నేను. నా యధార్థ స్వరూపం అదే.

అపురూపమైన మానవజన్మ మనకు లభించింది. మరల ఎటువంటి జన్మ వస్తుందో తెలియదు. మనం రోజూ భగవద్గీతను, వేదాంతాన్ని తెలుసుకుం



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

# మావద్ద లభించు గ్రంథములు

1. కర్మసిద్ధాంతం.......................................30/-
2. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'భజగోవిందం'..............100/-
3. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'తత్త్వబోధ' ............ 200/-
4. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'ఆత్మబోధ' ..............200/-
5. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం'... 100/-
6. భగవాన్ శ్రీ రమణమహర్షులవారి 'ఉపదేశసారం' .........150/-
7. సదాశివ బ్రహ్మేంద్ర స్వాములవారి 'ఆత్మవిద్యావిలాసం'.. 100/-
8. శ్రీ నారదభక్తి సూత్రములు .......................... 200/-
9. శంకరాచార్యులవారి 'వివేకచూడామణి' (8 గ్రంథముల సెట్) 1200/-
10. ఈశావాస్యోపనిషత్తు ............................ 100/-
11. కేనోపనిషత్తు ....................................100/-
12. కైవల్యోపనిషత్తు ................................ 150/-
13. కఠోపనిషత్తు ................................ 350/-
14. ముండకోపనిషత్తు ............................ 200/-
15. మాండూక్యోపనిషత్తు ........................ 200/-
16. ముక్తికోపనిషత్తు ............................ 300/-
17. బ్రహ్మసూత్రములు – 1 ........................ 200/-
18. బ్రహ్మసూత్రములు – 2 ........................ 300/-
19. గీతమాలిక .......................................150/-
20. శ్రీమద్భగవద్గీత (18 గ్రంథముల సెట్) ............ 2000/-

**మొత్తం 44 గ్రంథములు (postal charges) తో కలిపి – 6,950/-**



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

**మావద్ద లభించే అన్ని పుస్తకముల వివరముల కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయండి :**

**http://www.srichalapathirao.com/catalog**

**PAYTM OR GOOGLEPAY us using : 9538858115**

**OR us Using 9538858115**

**Pay us through Net Banking :**

**http://srichalapathirao.com/PDFs/Bank.pdf**

**మీకు మరేదైనా సందేహం ఉంటే care@srichalapathirao.com కు ఈమెయిల్ పంపగలరు లేదా +91 80085 39770 OR +91 95388 58115 నంబర్ కు ఫోన్ చేయగలరు.**

**అన్ని పుస్తకములను లేదా కొన్ని పుస్తకములను లేదా గురుముఖతా ప్రవచనములను (వీడియో ప్రవచనముల కొరకు) శ్రవణం చేయుటకు DVD, External Hard Disk లేదా Audio CD, Pen Drive కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయండి :**

**http://www.srichalapathirao.com/catalog**